RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 293
శుక్రవారం, అక్టోబర్ 09, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

హైదరాబాద్‌లో ఇండీ కూటమి

‘చలో లోక్‌భవన్’ ఉద్రిక్తం

– మంత్రులను అరెస్ట్ చేసిన పోలీసులు




హైదరాబాద్ :హైదరాబాద్‌లో ‘సేవ్ డెమోక్రసీ’ పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ‘సేవ్ డెమోక్రసీ’ పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ‘చలో లోక్‌భవన్’ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు.

వచ్చేది మరో

ఎండాకాలమే!

- రాష్ట్రంలో రానున్న రోజుల వాతావరణంపై ఐఎండీ అలర్ట్



హైదరాబాద్ :

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నట్లు హైదరాబాద్‌వాతావరణకేంద్రంప్రకటించింది. దీంతో ఉక్కపోత వాతావరణం నెలకొని జనం అసౌకర్యానికి గురవుతున్నారు. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఈ విధంగానే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. అలాగే తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాలనిష్క్రమణప్రారంభమైందన్నార ు. ఉత్తర, మధ్య తెలంగాణ నుంచి నిష్క్రమించిన నైరుతి రుతుపవనాలు, రేపటికల్లాపూర్తిస్థాయిలోతిరోగమనమవుతా యని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోఉండబోయేవాతావరణపరిస్థితుల ను తెలుసుకోవడానికి ఈనాడు-ఈటీవీ భారత్ ఐఎండీఅధికారిశ్రీనివాస్‌రావుతో ప్రత్యేక ముఖాముఖి నిర్వహించింది.

బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను

టార్గెట్ చేస్తున్నారు



హైదరాబాద్ :తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. ‘‘బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి’’ అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్య బద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జూరాల కాలువకు నీరొదిలిన

రైతులపై కేసు

- 14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్



హైదరాబాద్ :జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్? ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట్? నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు.ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాస్టెనింగ్?లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్?లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని స్ట్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్?ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి.

ధర్మేంద్ర ప్రధాన్‌కు ఏం జరిగిందో.. ప్రధాని మోదీకి అదే జరుగుతుంది

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ పై ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలని సూచించారు. (గురువారం) సీఈసీకి వ్యతిరేకంగా విపక్షాలు చేపట్టిన నిరసనలో పాల్గొన్న రేవంత్.. బీజేపీ తీరును తీవ్రంగా విమర్శించారు. ‘మొదట మతాన్ని, భాషను ఉపయోగించుకుని ప్రధాని మోదీ నెగ్గేందుకు ప్రయత్నించారు. ఆ తరువాత ఈడీ, సీబీఐ సంస్థలను ఉపయోగించి గెలిచేందుకు ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు ఈ ప్రయోగాలు చెల్లవని 13 కోట్ల ఓట్లు తొలగించి మళ్లీ అధికారం చేపట్టాలనుకుంటున్నారు’ అని ఆయన మండిపడ్డారు. బ్రిటీషర్స్ సైమన్ కమిషన్ వాడితే, బీజేపీ ఎన్నికల కమిషన్ వాడుతోందని ఆరోపించారు. నాడు భగత్ సింగ్ పోరాటం చేస్తే నేడు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. బలహీన వర్గాల వారి ఓట్లను కాపాడటమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఓట్ల తొలగింపు కాంగ్రెస్ సమస్య కాదని దేశ ప్రజల సమస్య అని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని, ‘సర్’ ప్రక్రియను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ పంతాలకు పోకుండా వెంటనే స్పందించాలన్నారు. లేకపోతే ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో ఏం జరిగిందో ప్రధాని మోదీ విషయంలో కూడా అదే జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ ఓట్ల తొలగింపు ద్వారా రెండు రకాల పౌరులు ఏర్పడుతున్నారని





రేవంత్ వివరించారు. ఓటు ఉన్నవారు ఓటు లేని వారిని ద్వితీయ పౌరులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

రైతులకు బేడీలా?

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్:



పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ ఖాతా వేదికగా స్పందించారు. “కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది” అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు.“ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?” అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణ పాలనలో

డిజిటల్ విప్లవం.

■ ఇకపై జీవోలు, అనుమతులన్నీ ఆన్‌లైన్ ద్వారానే



హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వ శాఖల పూర్తిస్థాయి డిజిటలైజేషన్, ప్రభుత్వ ఉద్యోగుల ఎలక్ట్రానిక్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు ప్రజలకు, ఉద్యోగులకు ప్రభుత్వ సేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా పరిపాలనా వ్యవస్థలో పలు విప్లవాత్మక డిజిటల్ మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పలు కీలక నిర్ణయాలు, మార్గదర్శకాలను వెలువరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరి వివరాలను ఈనెల 15వ తేదీ నాటికి తప్పని సరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సీఎస్ స్పష్టమైన గడువు విధించారు.(పతి ఉద్యోగి సర్వీస్ వివరాలు, పదోన్నతులు, లీవ్స్, పే స్కేల్స్ తదితర సేవా రికార్డులన్నీ ఇకపై ఆన్‌లైన్ వేదికగానే పూర్తి పారదర్శకంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల అనుమతులు, అధికారిక ఉత్తర్వులు అన్నింటినీ ఇకపై కేవలం డిజిటల్ విధానంలోనే జారీ చేయాలని నిర్ణయించారు. ఆర్థిక శాఖకు సంబంధించిన అన్ని రకాల మంజూరులు , నిధుల చెల్లింపులు నూరు శాతం ఆన్‌లైన్ పద్ధతిలోనే జరగాల్సి ఉంటుం ది.వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధి ంచిన సాంకేతిక అనుమతులను కూడా ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

నాపై పోటీ చేసి గెలువు

కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్



హైదరాబాద్ :ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన ‘సేవ్ డెమోక్రసీ’ ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ‘దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్’ అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించా రు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది.

సౌకర్యాలు లేక జాతీయ స్థాయి అవకాశం

కోల్పోయిన చేగుంట క్రీడాకారుడు విష్ణు

చేగుంట అక్టోబర్ 8 మెదక్ టుడే న్యూస్

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన 20 26-27 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ లో చేగుంట మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి, చేగుంట బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు పి.విష్ణు కుమార్ పాల్గొన్నారు.జాతీయ స్థాయిలోకి ఎంపిక కావాలంటే 5 రౌండ్లు గెలవాల్సి ఉండగా, ప్రతిభ ఉన్నా కూడా విష్ణు కుమార్ 3 రౌండ్లకే పరిమితమయ్యారు. దీనికి ప్రధాన కారణం చేగుంటలో సరైన ఇండోర్ స్టేడియం లేక సరైన ప్రాక్టీస్ చేయలేకపోవడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చేగుంటలో ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మిస్తే మండలంలోని అనేక మంది యువ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు



వడియారం పెద్ద చెరువు తూము లీకేజీ

అప్రమత్తమైన సర్పంచ్ సాయికుమార్ గౌడ్



చేగుంట, అక్టోబర్ 08 - మెదక్ టుడే న్యూస్:

చేగుంట మండలం వడియారం గ్రామంలోని పెద్ద చెరువు ఇటీవల కురిసిన వర్షాలతో పూర్తిగా నిండింది. అయితే చెరువు తూము నుండి కొద్దిపాటి నీరు వృధాగా బయటకు పోతున్నట్లు గుర్తించారు.దీంతో అప్రమత్తమైన గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ వెంటనే చెరువు తూము వద్దకు వెళ్లి పరిశీలించారు. రాబోయే రోజుల్లో పెద్ద ఇబ్బంది తలెత్తకుండా ముందస్తుగా మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ్ కి విన్నవించారు. చెరువులోని నీటిని కాపాడి రైతులకు, గ్రామ అవసరాలకుఉపయోగపడేలా అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు.ఈ పరిశీలనలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి, వార్డు నెంబర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నార్లింగి రైతులకు 15 గంటల కరెంట్ ఇచ్చి తీరాలి



- రైతుల పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం మౌనంగా ఉండటం సరికాదు -- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ..



చేగుంట (నార్లింగి)అక్టోబర్ 8 మెదక్ టుడే న్యూస్

నార్సింగి మండలంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నార్సింగి సబ్‌స్టేషన్‌ను సందర్శించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. సబ్‌స్టేషన్ లాగ్‌బుక్‌ను పరిశీలించి వాస్తవంగా ఎన్ని గంటల విద్యుత్ సరఫరా అవుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ కొరతతో పంటలు ఎండిపోతున్నా యని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. ఏఈ, ఏడీ, ఎస్సీ అధికారులతో మాట్లాడి నార్సింగి రైతులకు రోజుకు 15 గంటల విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను పరిష్కరించి, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.నిన్న సీఎం తో మాట్లాడిన అనంతరం సంబంధిత ఐఏఎస్ అధికారితో కూడా మాట్లాడాను. నార్సింగి రైతులకు 15 గంటల విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.రైతులు అడుగుతున్నది ఏదో ప్రత్యేక సౌకర్యం కాదు.. పంటలను కాపాడుకునేందుకు అవసరమైన విద్యుత్. ఇచ్చిన హామీ ప్రకారం 15 గంటల కరెంట్‌ను నిరంతరాయంగా అందించాలి.ప్రజలపై 5,420 కోట్ల అదనపు విద్యుత్ భారం మోపే అంశాన్ని కూడాప్రభుత్వంపునరాలోచించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.15 గంటల విద్యుత్ హామీ అమలు కాకపోతే రైతుల పక్షాన నిలబడి తదుపరి కార్యాచరణ చేపడతాం.

రైతుల పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.విద్యుత్ అధికారులు సరిపడా విద్యుత్ సర ఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో నార్సింగి మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సుధాకర్ ను పరామర్శించిన

మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగల్ రావు



చేగుంట, అక్టోబర్ 08 మెదక్ టుడే న్యూస్

ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో ఇంటి వద్ద విశ్రాంతితీసుకుంటున్న పత్రికా విలేకరి కాశబోయిన సుధాకర్ ను చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగల్ రావు గురువారం పరామర్శిం చారు.చేగుంటకు వచ్చిన ఆయన సుధాకర్ నివాసానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు వాడుతూ పూర్తిగా కోలుకునే వరకు తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సుధాకర్ త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సుధాకర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్ ను

పరామర్శించిన సోలిపేట సతీష్ రెడ్డి



చేగుంట అక్టోబర్ 8 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం జెడ్పీటీసీ మాజీ మొదం శ్రీనివాస్ తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు పట్నం తానిష టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార భద్రతతోనే

ఆరోగ్య సమాజం





- గర్భిణులు, చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలి
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 'పోషణ్ మాసం' వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 08:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, సమతుల్య ఆహారంపై అవగాహన పెంచినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పోషణ్ అభియాన్-- పోషణ మాసం' వారోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహార స్టాళ్లను ఆమె పరిశీలించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా యాదమ్మ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన కుటుంబానికి మహిళల ఆరోగ్యమే పునాది అని పేర్కొన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత కీలకమని, స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు (మిల్లెట్స్), పప్పుధాన్యాలు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహార సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్య రక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను ఆమె కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, సీడీపీవో జయరాం నాయక్, ఎంఈవో నాగేశ్వరరావు నాయక్, రామ్మోహన్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలకు చిక్కిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి

రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టివేత



ఖానాపూర్ (నిర్మల్) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ రేంజ్ అటవిశాఖాధికారి లంచంతీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. టింబర్ డిపో లైసెన్స్ రెన్యూవల్‌తో పాటు డిపోపై ఎలాంటి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయకుండా ఉండేందుకు సెక్షన్ అధికారి అయిండ్ల రవీందర్‌ను డిపో యజమాని సంప్రదించాడు.దీంతో లంచం డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. గురువారం సెక్షన్ అధికారి రూ. 12 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

బీరంగూడ గుట్ట నూతన అయ్యప్ప ఆలయ నిర్మాణానికి అమీన్‌పూర్ వాసులు

నల్ల మాధవ రెడ్డి నల్ల గోవర్ధన్ రెడ్డి భారీ విరాళం

అమీన్‌పూర్, అక్టోబర్ 08:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

బీరంగూడ గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి అమీన్‌పూర్‌కు చెందిన భక్తులు ముందుకొచ్చి ఉదారంగా విరాళాలు అందజేశారు. పవిత్రమైన ఈ నూతన ఆలయ నిర్మాణ క్రతువులో భక్తులు పెద్ద ఎత్తున భాగస్వాములవుతున్నారు.ఇందులో భాగంగా అమీన్‌పూర్ వాసి శ్రీ నల్ల మాధవ రెడ్డి నూతన ఆలయ నిర్మాణ నిమిత్తం ?51,000/- (యాభై ఒక్క వేయి రూపాయలు) నగదును విరాళంగా సమర్పించారు. అదేవిధంగా, అమీన్‌పూర్‌కే చెందిన శ్రీ నల్ల గోవర్ధన్ రెడ్డి ?15,000/- నగదుతో పాటు ఒక గ్రాము బంగారం, 25 గ్రాముల వెండి, మరియు ఒక ముత్యాన్ని ఆలయ నిర్మాణానికి అందజేసి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.



మా ప్రాంతంలో ఆలయం నిర్మించడం ఎంతో ఆనందదాయకం: దాతలు

ఈ సందర్భంగా దాతలు శ్రీ నల్ల మాధవ రెడ్డి, శ్రీ నల్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. "మన ప్రాంతంలో, బీరంగూడ గుట్టపై ఇంతటి పవిత్రమైన శ్రీ అయ్యప్ప స్వామి నూతన ఆలయాన్ని నిర్మించడం స్థానిక భక్తులందరికీ ఎంతో గర్వకారణం మరియు సంతోషకరం. స్వామివారి దివ్య ఆలయ నిర్మాణంలో మా వంతుగా తోడ్పాటునందించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం.



స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు.దాతలందరి కుటుంబాలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలి: ఆలయ కమిటీ

నూతన ఆలయ నిర్మాణానికి అమూల్యమైన సహాయాన్ని అందించిన నల్ల మాధవ రెడ్డి, నల్ల గోవర్ధన్ రెడ్డిలతో పాటు, ఆలయ నిర్మాణానికి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్క దాతకు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి వారి దివ్య ఆశీర్వాదాలు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని, విరాళాలు అందిస్తూ ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్క కుటుంబం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆలయ కమిటీ ఆకాంక్షించింది.

సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలి

- గీతం విద్యార్థులకు సూచించిన టీసీఎల్ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్

పటాన్‌చెరు, అక్టోబర్ 08:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను విద్యార్థులు పెంపొందించుకోవాలని, సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలని హైదరాబాదులోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టీసీఎస్ ఐయాన్ నాణ్యత (క్వాలిటీ), విశ్లేషణ (అనలిటిక్స్) విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతికత, మానసిక ఆరోగ్యం' అనే అంశంపై గురువారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆరోగ్యానికి సంబంధించిన- మేధోపరమైన, పర్యావరణ, సామాజిక, భావోద్వేగ, ఆర్థిక, ఆధ్యాత్మిక, వృత్తిపరమైన, శారీరక వంటి ఎనిమిది అంశాల మధ్య సమతుల్యతను పాటించాలని ఆమె స్పష్టీకరించారు.మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ కెల్కర్ నొక్కి చెబుతూ, టెక్నాలజీ ఒక విలువైన వనరుగానూ, అదే సమయంలో ఒత్తిడికి కారణమయ్యే అంశంగానూ ఎలా ఉండగలదో వివరించారు. మానసిక ఆరోగ్య సమాచారం, ఆన్ లైన్ కౌన్సెలింగ్, తోటివారి మద్దతు, అభ్యాస వనరులు, సంపూర్ణ శ్రేయస్సు ద్వారా సాంకేతికత వల్ల కలిగే సానుకూల ప్రభావాలను ఆమె చర్చించారు. అదే సమయంలో, అధిక స్క్రీన్ సమయం, సోషల్ మీడియా వాడకం, సాంకేతిక పరికరాలను ఎక్కువగా ఉపయోగించడం (డిజిటల్ ఓవర్ లోడ్), సైబర్ బెదిరింపులు, సామాజిక పోలిక, నిద్రకు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యా షెడ్యూల్స్ ఒత్తిడి (డిమాండింగ్ అకడమిక్ షెడ్యూల్స్), ఎక్కువ సేపు స్క్రీన్ చూడటం, సరిపోని నిద్ర కారణంగా ఇంజనీరింగ్, ఐటీ విద్యార్థులు ముఖ్యంగా ఒత్తిడి, తీవ్రమైన మానసిక అలసట (బర్న్ అవుట్)కు గురయ్యే అవకాశం ఉందని కెల్కర్ చెప్పారు. భవిష్యత్ సాంకేతిక నిపుణులుగా విద్యార్థులు తమ డిజిటల్ శ్రేయస్సుకు బాధ్యత వహించాలని, అభ్యాసం, ఉత్పాదకత, సృజనాత్మకత, స్థితిస్థాపకతను పెంపొందించడానికి సాంకేతికతను ప్రయోజనకరంగా ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. డిజిటల్ అలవాట్లు, డిజిటల్ డిటాక్స్, మానసిక ఆరోగ్యానికి సాంకేతికత ఏవిధంగా మరింత తోడ్పడగలదు అనే అంశాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని డాక్టర్ కెల్కర్ సూచించారు.






గీతంలో ఎన్.సి.సి. ర్యాంక్ ప్రదానోత్సవం

నాయకత్వం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగా వివిధ ర్యాంకులకు పదోన్నతి పొందిన క్యాడెట్లను గీతం ఎన్.సి.సి. హైదరాబాద్ 33 (టి) బెటాలియన్, సంగారెడ్డి గురువారం నిర్వహించిన ర్యాంక్ ప్రదానోత్సవంలో సత్కరించింది. ఈ వేడుకలో క్యాడెట్లు లాన్స్ కార్పోరల్, కార్పోరల్, సార్జంట్, కంపెనీ సార్జెంట్ మేజర్, కంపెనీ క్వార్టర్ మాస్టర్ సార్జెంట్, జూనియర్ అండర్ ఆఫీసర్, సీనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకులకు పదోన్నతి పొందారు. కొత్తగా పదోన్నతి పొందిన క్యాడెట్లను అభినందించి, వారి బాధ్యతలను గర్వం, నిజాయితీ, క్రమ శిక్షణతో నిర్వర్తించాలని ప్రోత్సహించారు. ఎన్.సి.సి. ర్యాంకులు విశ్వాసం, బాధ్యత, నాయకత్వం, సేవకు ప్రతీకలని నిర్వాహకులు ప్రకటించారు. క్యాడెట్లు ఆదర్శంగా నిలిచి తమ తోటి క్యాడెట్లకు స్ఫూర్తినివ్వాలని సూచించారు. కొత్తగా పదోన్నతి పొందిన క్యాడెట్లు తమ కొత్త పాత్రలు, బాధ్యతలలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ చేసిన కరతాళ ధ్వనులతో ఈ వేడుక ముగిసింది.పదోన్నతి పొందిన క్యాడెట్లు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ విలువలను నిలబెడతారని, వారి ఆదర్శ ప్రాయమైన ప్రవర్తన, నిబద్ధత ద్వారా గీతంకు గర్వకారణంగా నిలుస్తారని గీతం ఎన్.సి.సి. యూనిట్ విశ్వాసం వ్యక్తపరిచింది.

తెలంగాణ ఓటర్ల జాబితా: 71.23 లక్షల మందిని చేర్చేందుకు ఆమోదం



హైదరాబాద్ :ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులపై విచారణ పూర్తి నవంబర్ 5లోగా అభ్యంతరాల పరిష్కారం, నవంబర్ 9న తుది జాబితా ప్రచురణ ఒకే ఇంట్లో 15 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన చేయాలని బీజేపీ డిమాండ్ తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా, తుది జాబితాలో చేర్చేందుకు 71.23 లక్షల మందిని అర్హులుగా గుర్తించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 7వ తేదీ నాటికి నోటీసులపై విచారణ పూర్తి చేసి, వీరి పేర్లు చేర్చేందుకు ఆమోదం తెలిపినట్టు చెప్పారు.ఓటర్ల జాబితాలోని రికార్డులలో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక కారణాల రీత్యా మొత్తం 92.88 లక్షల నోటీసులు జారీ చేయగా, అందులో 91.92 లక్షల నోటీసులను ఓటర్లకు అందజేశారు. అక్టోబర్ 7వ తేదీతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసింది. ఈ అభ్యంతరాలను నవంబర్ 5వ తేదీలోగా పరిష్కరించి, నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఆగస్టు 17న ఎన్నికల సంఘం ఇంటింటి సర్వే అనంతరం విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 73.39 లక్షల మందిని మరణించిన, చిరునామా మారిన లేదా నకిలీ ఓటర్లుగా గుర్తించారు. సుమారు 57.46 లక్షల మంది శాశ్వతంగా చిరునామా మార్చుకోగా, 9.22 లక్షల మంది మరణించినట్లు, మరో 6.70 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు నమోదు చేసుకున్నట్లు వెల్లడైంది.ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒకే ఇంటి నంబర్‌పై 15 లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు ఉన్న కేసులను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పునఃపరిశీలన (రీ-వెరిఫికేషన్) చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని బీజేపీ కోరింది. తమ డేటా విశ్లేషణలో ఇలాంటి ఓట్లు సుమారు 1.63 లక్షల వరకు ఉన్నట్లు గుర్తించామని, వీటిని బూత్ స్థాయి అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆ పార్టీ విజ్ఞప్తి చేసింది.

నానా పటేకర్ మృతి భారతీయ సినిమాకు తీరని లోటు: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 8:



ప్రముఖ నటుడు నానా పటేకర్ మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారతీయ సినీ పరిశ్రమలో నానా పటేకర్ మరణం తీరని లోటని పేర్కొన్నారు. హిందీ, మరాఠీ చిత్ర పరిశ్రమల్లో తనదైన శైలిలో నటిస్తూ ఆయన చెరగని ముద్ర వేశారని సీఎం కొనియాడారు.అద్భుతమైన నటన, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. విభిన్న పాత్రలకు, తన నటనా ప్రతిభతో ప్రాణం పోసిన ఆయన.. భారతీయ సినిమా రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల పాటు తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను అలరించిన నానా పటేకర్ ఇక లేరనే వార్త సినీ అభిమానులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు.నానా పటేకర్ మృతి నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులకు సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నానా పటేకర్ పోషించిన పాత్రలు, ఆయన సహజమైన నటనా శైలి, సినీ రంగానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సీఎం పేర్కొన్నారు. భారతీయ సినిమా చరిత్రలో ఒక విశిష్ట నటుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. నానా పటేకర్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు.

రాష్ట్రంలో మండుతున్న ఎండలు.. పలు ప్రాంతాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు..!



హైదరాబాద్ :రాష్ట్రంలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతున్నది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండల మంటలు, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా.. భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల నిష్క్రమణ ప్రభావంవల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టంచేశారు. రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం ప్రకటించింది.గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమిస్తాయని వాతావరణ అధికారులు చెప్పారు. రుతుపవనాల తిరోగమనం ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం

హైదరాబాద్ :



తన ఫొటోను మార్ఫ్ చేశారంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌పై సజ్జనార్ అసంతృప్తి సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటో ఏఐ సృష్టించిన ఫేక్ అని స్పష్టీకరణ ఈ విషయాన్ని గమనించాలంటూ నటుడు ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేసిన వైనం నిజనిజాలు తెలుసుకోకుండా కంటెంట్‌ను ఫార్వర్డ్ చేయవద్దని నెటిజన్లకు విజ్ఞప్తిచట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికజూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం.ఇటీవల 'చుట్టమల్లే' పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు 'సౌత్ డిజిటల్ మీడియా' అనే ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు.వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని,ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు.వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. "మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి" అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్‌లో ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం

హైదరాబాద్: హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజీనామా చేయాలని డిమాండ్‌దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి



లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు."దేశవ్యాప్తంగా ఓటు హక్కును కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాహుల్ గాంధీ చేస్తున్న నిరసనకు మాతో పాటు దేశంలోని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. వెంటనే బీజేపీ స్పందించి ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్?తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నాం"– తెలంగాణ మంత్రులుమంత్రుల అరెస్ట్‌తో లోక్‌భవన్ ప్రాంగణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని, ప్రశ్నించే గొంతులను పోలీసులతో నొక్కేయాలని చూస్తోందని అరెస్ట్? అయిన నాయకులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రి సీతక్క ఇలాకాలో ఇసుక లారీ బీభత్సం.. సీఆర్పీఎఫ్ డీసీఎంను ఢీకొట్టి ఆపై.



ములుగు : మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలో ఇసుక అక్రమ ఇసుక తవ్వకాల వ్యవహారం ఇప్పటికే తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. అక్రమ ఇసుక మాఫియాకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన యువకులపై పోలీసులు గతంలో కేసులు కూడా నమోదు చేశారు. ములుగు ఇసుక మాఫియా బీభత్సం సృష్టిస్తోంది. హై స్పీడ్‌లో ఉన్న ఓ ఇసుక లారీ ములుగు జిల్లా పస్రా తాడ్వాయి మధ్య అటవీ శాఖ చెక్‌పోస్ట్ సమీపంలో రెండు వాహనాలను ఢీకొట్టింది. ఇసుక లారీ జవాన్లు ప్రయాణిస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టి.. ఆగకుండా వెళ్లి రెవెన్యూ శాఖకు చెందిన కారును కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు జవాన్లు మృతి చెందగా.. మరో ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు పరారైన లారీ డ్రైవర్ కోసం గాలింపు ముమ్మరం చేశారు.

ఏసీబీ వలకు చిక్కిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి.. రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టివేత

ఖానాపూర్ (నిర్మల్):



నిర్మల్ జిల్లా ఖానాపూర్ రేంజ్ అటవీశాఖాది .కారి లంచం తీసుకుంటూ ఏసీబీఅధికా రులకు పట్టుబడ్డారు. టింబర్ డిపో లైసెన్స్ రెన్యూవల్‌తో పాటు డిపో పై ఎలాంటి నివేదికను ఉన్నతా ధికారులకు అందజేయ కుండా ఉండేందుకు సెక్షన్ అధికారి అయిండ్ల రవీందర్‌ను డిపో యజమాని సంప్రదించాడు.దీంతో లంచం డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. గురువారం సెక్షన్ అధికారి రూ. 12 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

తెలంగాణలో స్థానికత అంశం - మరోసారి స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ :తెలంగాణ స్థానికత విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలంగాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్? వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష(నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదువుకుంటేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం



చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.అసలు కథ మొదలైంది ఇక్కడ : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు స్వరాష్ట్రం తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులను జారీ చేసింది. అప్పుడే కొంతమంది విద్యార్థులు ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌ల ధర్మాసనం అన్ని అంశాలను పరిగణించి కొద్ది రోజుల పాటు తీర్పును రిజర్వ్ చేసింది. ఆగస్టు 05న వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు తెలిపిన న్యాయస్థానం, ఇంకేమైనా వాదనలుంటే ఆగస్టు 8లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఇరు పర్గాలను ఆదేశించింది.ప్రభుత్వంపై సీజేఐ ఆగ్రహం : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు.

మెదక్ టుడే దిన పత్రిక

శుక్రవారం, అక్టోబర్ 09, 2026

అధినాయకుడి తీరు నచ్చకే.. వైసీపీ వీడుతున్న నేతలు:

విశాఖపట్నం, అక్టోబర్ 08:

ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఫలితాలు మాత్రం ఏకపక్షంగా ఉంటాయని భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కూటమి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. గురువారం భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన దాదాపు 200 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. కండువా కప్పి వారిని పార్టీలోకి ఎమ్మెల్యే గంటా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి చూసి అనేక మంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు.వైసీపీ అధినాయకుడు తీరు, వ్యవహార శైలి నచ్చక ఆ పార్టీని విడుతున్నారని అన్నారు. ఈ చేరికలు ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరెన్నో చేరికలు ఉంటాయని వివరించారు. వైసీపీ ఖాళీ అవుతుందని తాను ముందే చెప్పానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ



క్యాడర్, లీడర్లు అంతా సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. భీమిలి ఓ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి తరహాలో అభివృద్ధి చెందుతోందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని వివరించారు. అలాగే అనేక ఐటీ కంపెనీలు వచ్చాయి.. వస్తున్నాయని గంటా శ్రీనివాసరావు తెలిపారు.వైసీపీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమలోని అనంతపురం వరకు ఆ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తాజాగా భీమిలి నియోజకవర్గంలో కొన్ని వందల

'పోలవరానికి నిధుల కొరత రాకుండా చూడండి'.

ఢిల్లీ, అక్టోబర్ 8: దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. (గురువారం) పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. అందులో భాగంగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. పలు కీలక అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పోలవరం పనుల ప్రగతిని, అలాగే ఇటీవల రూ.30 వేల కోట్లతో చేపట్టిన జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార పనుల వివరాలను కేంద్ర మంత్రికి వివరించారు.వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో సుదీర్ఘంగా పెండింగులో ఉన్న పలు అంశాలను పరిష్కరించాలని కోరారు. ఆ రెండు రాష్ట్రాల్లో పోలవరం నిర్మాణంలో భాగంగా



చేపట్టాల్సిన ప్రొటెక్టివ్ ఎంబాంక్‌మెంట్స్ పనులకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉందనే కారణంతో అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం అబేయన్స్‌లో ఉన్నప్పటికీ.. దాన్ని శాశ్వతంగా ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి ఒప్పించాలని కోరారు. ఈ మేరకు కేంద్ర జల మంత్రిత్వ శాఖ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.మూడు రాష్ట్రాల విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పరస్పర సహకారం, సమన్వయం, ఇచ్చి పుచ్చుకునే ధోరణితో సమస్యను సామ రస్యంగా పరిష్కరించుకోవచ్చని సీఎం చంద్ర బాబు అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టు వద్ద 41.15 మీటర్ల కాంటూరు వరకు నీటిని నిలిపేందుకు అవసరమైన పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను త్వరితగతిన చేపడుతున్నట్టు కేంద్ర మంత్రికి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో... నిర్వాసితుల సమస్యల పరిష్కారం.. పునరావాస పనులకూ అంతే ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. పోలవరానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రిని కోరారు.అలాగే పోలవరం వద్ద 45.72 మీటర్ల కాంటూరు వరకు నీటిని నిలిపేందుకు తీసుకోవాల్సిన చర్యలు.. చేపట్టాల్సిన పనులపైనా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు చర్చించారు. గోదావరి నది నుంచి వేల టీఎంసీల వరద జలాలు సముద్రంలో వృథాగా కలిసిపోతున్నాయని.. ఆ నీటిని సద్వినియోగం చేసుకునేలా పట్టిసీమ ద్వారా నీటిని తరలిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.ఇటీవలే ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార పనులను ప్రారంభించామని సీఎం తెలిపారు.కోరారు. ఈ సమావేశంలో నదుల అనుసంధానంతో కలిగే ప్రయోజనాలను కూడా కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు.

నెల్లూరులో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణ:

నెల్లూరు, అక్టోబర్ 8:

గొడ్డలి ప్రభుత్వం మూసేసిన వీఆర్సీ ఆధునికీకరణలో విద్యా యజ్ఞం ప్రారంభించానని మంత్రి నారాయణ అన్నారు. అదే స్ఫూర్తితో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్ఎస్ఆర్ స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. (గురువారం) ఆర్ఎస్ఆర్ స్కూల్‌లో టీచర్స్, పేరెంట్స్, విద్యాకమిటీ ఆత్మీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూలాపేటలోని డీఎస్ఆర్ స్కూల్‌ను దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి రాజకోట తరహాలో నిర్మించారన్నారు. దాతల సహకారంతో సిటీలోని మరో 15 ప్రభుత్వ హైస్కూల్స్‌ను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు.'గుడిసెలో పుట్టాను.. కష్టాల్లో పెరిగాను.. చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాను. హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదువుకున్న రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. మా నాన్న ప్రైవేట్ బస్ కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతోనే కుటుంబం గడిచేది. బాగా



చదివి పేదరికాన్ని జయించాలని అప్పుడే నిర్ణయించుకున్నా. అందుకే పేద విద్యార్థులకు విద్య అనే శాశ్వత ఆస్తిని పంచాలని నిర్ణయం తీసుకున్నా' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

పేద పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య: ప్రశాంతి రెడ్డిఆర్ఎస్ఆర్ స్కూల్‌ను ఆధునికీకరించే బాధ్యత వీపీఆర్ ఫౌండేషన్‌కు అప్పగించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మంత్రి ఆలోచనలకు అనుగుణంగా స్కూల్‌ను తీర్చిదిద్దామని చెప్పారు. నారాయణ విద్యాసంస్థలకు మించి ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్న మంత్రికి అభినందనలు తెలియజేశారు. నారాయణ నెల్లూరులో ఉండటం మన అదృష్టమన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016లో వీపీఆర్ విద్యని కార్పొరేట్ తరహాలో ప్రారంభించామని.. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని ప్రశాంతి రెడ్డి వెల్లడించారు.

ఏపీ పోర్టుల అభివృద్ధిపై మహారాష్ట్ర మంత్రి ప్రశంసలు.. ల్యాండ్ లార్డ్ మోడల్‌పై ఆసక్తి

అమరావతి, అక్టోబర్ 8:



మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మహారాష్ట్ర పోర్టులు, మత్స్యశాఖ మంత్రి నితేష్ రాణే భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్టుల అభివృద్ధి, పురోగతిపై ఇరువురు మంత్రులు విస్తృతంగా చర్చించారు.(గురువారం) సచివాలయంలోని ఆర్ అండ్ బీ, ఐ అండ్ ఐ శాఖ కార్యాలయానికి విచ్చేసిన నితేష్ రాణేకు.. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, సీఈ రాఘవరావు, ఇతర ఉన్నతాధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ లాండింగ్ సెంటర్లు, పీపీపీ విధానం, నూతన మారిటైమ్ పాలసీపై మహారాష్ట్ర ప్రతినిధి బృందానికి ఏపీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.దేశంలోనే ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం ల్యాండ్ లార్డ్ మోడల్‌లో 3 గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల అభివృద్ధిపై మంత్రి నితేష్ రాణే ప్రశంసలు కురిపించారు. ప్రభుత్వ పోర్టుల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రైవేట్ సంస్థలకు ఆపరేషన్లు అప్పగించే ఏపీ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని మహారాష్ట్ర మంత్రి అన్నారు. ఒక్కో గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సుమారు రూ.4,500 కోట్ల పెట్టుబడితో 2027 నాటికి పోర్టుల నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ వంటి సముద్రతీరం లేని రాష్ట్రాల ఎగుమతులు, దిగుమతులకు ఏపీ పోర్టులు కీలకంగా మారతాయన్నారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్‌బిల్డింగ్ అభివృద్ధి.. కాకినాడలో షిప్‌బిల్డింగ్ ప్రతిపాదన పురోగతిలో ఉందని ఏపీ మంత్రి తెలిపారు.

గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామం



బాపట్ల, అక్టోబర్ 8: గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. దీని ద్వారా 28 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈరోజు(గురువారం) పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన హోంమంత్రి.. రూ.75 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి సీఎం 24 గంటల పాటు పని చేస్తున్నారన్నారు. గత గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.చంద్రబాబు ఇచ్చిన డీఎస్సీలోనే తాను కూడా ఉపాధ్యాయురాలిని అయ్యానని హోంమంత్రి అన్నారు. గంజాను తరిమికొట్టాలని ఈగల్ టీంను ఏర్పాటు చేశామన్నారు. చాలా మంది తల్లులు తమ పిల్లలు గంజాయికి అలవాటుపడ్డారని ఫోన్లు చేస్తున్నారని.. వారి కోసం రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గొడ్డలి పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి, భద్రతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

బీసీల రిజర్వేషన్లపై పూర్తి స్పష్టతతో ఉన్నాం - 34 శాతానికిపైగా స్థానాలిస్తాం

అమరావతి, అక్టోబర్ 8:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల అంశంలో పూర్తి స్పష్టతతో ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన లోకేశ్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించిన లోకేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీ పరంగా మాత్రం బీసీలకు 34శాతం పైగా స్థానాలు ఇచ్చి తీరుతామని తేల్చిచెప్పారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీ అన్న లోకేశ్ రిజర్వేషన్లు ఖరారు కాకుండా అభ్యర్థిని ప్రకటించిన ఘనత గొడ్డలి పార్టీకే దక్కిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల పట్ల ఆ పార్టీ ఎంత అవగాహనారాహిత్యంతో ఉందో దీన్నిబట్టే అర్థమవుతోందన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీపై సమీక్షిస్తాం: బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ చేస్తున్న కుట్రలను



అందరూ చూస్తున్నారన్న లోకేశ్, ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకూ వెళ్లారని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా వైఎస్సార్సీపీ చేస్తున్న కుట్రలపై పోరాటంలో భాగంగానే తాము సుప్రీంకోర్టు వరకూ వెళ్లామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత కాలపరిమితి పూరైన నామినేటెడ్ పదవుల భర్తీపై సమీక్షిస్తామని అన్నారు. పని చేసినవారికే నామినేటెడ్ పదవుల రెన్యూవల్ ఉంటుందని స్పష్టం చేశారు.వైఎస్సార్సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆనందపు రం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం చంద్ర బాబు చేస్తున్న అభివృద్ధి చూసి కూటమి లో చేరుతున్నారని ఈ సందర్భంగా గంటా అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కూటమి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అన్నివేళలా వర్తించదని సరైన వివరాలుంటే అంతకు మించొచ్చని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.

చంద్రబాబు వాటర్ మ్యాన్ కాదు.. అంతా ఆర్భాటమే

విజయవాడ:లక్ష కోట్లతో భారీ హార్టికల్చర్ హబ్ కు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం కరవ పరిస్థితులను ప్రభుత్వం విస్మరిస్తోందన్న శ్రీకాంత్ రెడ్డి తోటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమలో లక్ష కోట్ల రూపాయల భారీ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు, ప్రభుత్వం తీవ్ర కరవు పరిస్థితులను విస్మరిస్తోందంటూ వైసీపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటిలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నమయ్య జిల్లాలో 78.7 శాతం వర్షపాతం లోటు ఉందని, నీళ్లు లేక 800 అడుగుల లోతుకు బోర్లు వేసినా రైతులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి, నిమ్మ తోటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా, లక్ష కోట్ల హబ్ పేరుతో ప్రచార ఆర్భాటాలు చేస్తోందని ఆరోపించారు. "చంద్రబాబు వాటర్ మ్యాన్ కాదు, ఆయన అసలైన డ్రాట్ మ్యాన్ (కరవు మనిషి)" అని శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.టమాటా, మిర్చి, ఉల్లి, అరటి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతుంటే, ప్రభుత్వం బస్సు యాత్రలు, హెలికాప్టర్ పర్యటనలకు కోట్లు ఖర్చు చేస్తోందని విమర్శించారు. నష్టపోయిన



ఖరీఫ్ పంటలకు ఎకరాకు రూ. 25,000, సాగు చేయని భూములకు రూ. 15,000 తక్షణమే పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, కరవు మండలాలను గుర్తించాలని కోరారు.ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రూపురేఖలు మారుస్తామని చెబుతోంది. 2029 నాటికి మూడు దశల్లో పూర్తిచేయనున్న ఈ హబ్ ద్వారా 9.6 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఉద్యాన పంటల ఉత్పత్తిని రెట్టింపు చేస్తామని ప్రకటించింది. ఏదిఏమైనా, ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలపై దృష్టి సారిస్తుంటే, తక్షణమే రైతులను ఆదుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ముక్త్యాల టు మచిలీపట్నం - 168 కి.మీ కొత్త జలమార్గం - రూ.1,700 కోట్లతో భారీ ప్రాజెక్టు

ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాల నుంచి మచిలీపట్నం వరకు భారీ జలమార్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా అడుగులు వేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో సుమారు రూ.1,700 కోట్ల వ్యయంతో ఈ జలరవాణా ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర జలరవాణా అథారిటీ సమర్పించిన ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్)ని పరిశీలించిన జాతీయ జలరవాణా అథారిటీ ప్రాథమిక



అనుమతులు మంజూరు చేసింది. జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా కొన్ని మార్పులు సూచించి, షరతులతో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్ఓసీ) జారీ చేసింది.రవాణా ఎలా? : ఈ జలమార్గం మొత్తం 168 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ముక్త్యాల వద్ద ఈ మార్గం ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి ప్రకాశం బ్యారేజి వరకు 82 కిలోమీటర్ల మేర నది గుండా ప్రయాణిస్తుంది. ఆ తర్వాత బ్యారేజి నుంచి బందరు కాలువ మీదుగా మచిలీపట్నం వరకు 86 కిలోమీటర్ల మేర రవాణా సాగుతుంది. ఈ భారీ ప్రాజెక్టుపై చర్చించేందుకు ఏపీ జలరవాణా అథారిటీ చైర్మన్ శివప్రసాద్, చీఫ్ ఇంజినీరు రాఘవరావు, మేనేజర్ కల్యాణ చక్రవర్తి ఇటీవల దిల్లీ వెళ్లారు. అక్కడ కేంద్ర జలరవాణా అథారిటీ సీఈవో సుశీల్‌కుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమై ప్రాజెక్టు ప్రణాళికను వివరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..